
Reg. No. M. 2580

సం॥ చందా రు ౪ లు.




జమీందారీ రయితుల ఆర్థిక సాంఘిక వ్యవసాయిక భాగ్యోదయమునకు

సంపుటము. ౨ } శనివారము ౧౦-౧౨-౩౨ నెల్లూరు } సంచిక ౧౪

## కుమారరాజాగారికి మరి కొన్ని ప్రశ్నలు.

తమరు నిర్బంధంగా ఓట్లుతీసుకొని మాతరపున శాసనసభకు పోయినారు గదా?

మొదటి ఎన్నికలప్పుడు పొణకా పిచ్చిరెడ్డిగారు, చిట్టమూరు వెంకటసుబ్బారెడ్డిగారు, దేశిరెడ్డి శేషారెడ్డిగారు, నెల్లూరు వెంకట్రామానాయుడుగారు, "మీరు జమీందారులు రైతుప్రక్క ఎట్లా పోయెదరు" అని అడుగగా, "ఎస్టేట్సు ల్యాండు ఆక్టు సవరణకువస్తే రైతులలో ఒక కమిటీవేసి వారిష్టప్రకారము పనిచేస్తాను" అని వెంకటగిరిలో గుంటకట్టక్రింద బంగళాలో రైతులు దర్శించినప్పుడు చెప్పితిరే! ఆమాటలు ఏమైనవి?

ఈమధ్య ఎస్టేట్సులాండు ఆక్టు సవరణ చేయుటకు ఏర్పడ్డ కమిటీలో మీరొకరుగదా? ఆకమిటీలో ప్రత్యక్షంగా మాకు అపకారము చేస్తిరే! ఇంకామిమ్ముల మేమెట్లునమ్మేది? మొగట మీరు చెప్పిన ప్రకారం మాట తప్పుటకు కారణమేమి? నోటవచ్చిన రయితులు ఏమి చేయగలరనియా మీ యూహ? ఇదివరకు ఓట్లు తీసుకొని చేసినది చాలకనా తిరుగా మా నోళ్ళకు తాళమువేసి, మా నెత్తిన ఆరెష్టు వారంట్లు పెట్టించి, మమ్ముల గోడుగోడని పించి ఓట్ల సంపాదనకై బైలుదేరుట. తమరు చేసిన మేళ్ళు మా కడుపులలో మెసలాడుతున్నవే ప్రభో! తీగ్గమైన కాలేదే! ఇంకలోనే తిరుగా ఓట్లా? రామ! రామా!!

మా కొంపలపై కప్పులేదే, మేమిచ్చేలంచాలకు యిరగడలేదే! మాకుముజరాయిస్తానని వ్రాయించుకొన్న పొగినోట్లును మాముఖాన పారవేశింది లేదే! ఆపట్నం సుబ్బరామయ్యగారు, ఆచదువుల మునిస్వామి నాయుడుగారు, తహశీలుదార్లుగా వచ్చి సన్న 1336 ఫసలి సుక్తీ, బంజర్ల ముజరాలిప్పిస్తామని, పొగినోట్లు యిప్పిస్తామని మా తాను తెంపిన జాపితాలు మీ ముందర పెడతాం కటాక్షించండి ప్రభో! ఈ రోజు తప్పితే ఇక తమకప్పుడు తీరబోతుంది? మేము జంకు గొంకు లేక కడుపు విప్పి చెప్పుకుంటున్నాము. మమ్ముల మన్నించండి. ఆరేంజరుగారు, వారి బాగ్రిస్తృ తాలూకా జాపితాలు కూడావున్నవి. ప్రభో! అవి చిత్తగిస్తారా! అలాంటివారి మాటలు వినలేదనేనా మీకోపం? కలకాయలు పగులగొట్టి ఓట్లు తీసుకుంటామని తమ ఉద్యోగులు వాడుతున్నారట. తండ్రివలె పాలింపవలసిన మీ చేతుల్లో వస్తే మెండన్యులమైపోతాం కాని ఓట్లుమాత్రం యివ్వజాలం ప్రభో! కోపగించక కటాక్షించండి.

మైనరు తీరిన బిడ్డలమై యింకా నిర్బంధమా? మీకంచెపుల్లరులు, ఖిస్తులు యిచ్చుకొంటాం. ఓట్లకు మాత్రం బాధించక వదిలెయ్యండిబాబో!

ఇకనైనా తమరు ఎలెక్షన్ గొడవలు చాలించి ఎస్టేటు క్రమంగా పాలిస్తే మేము, ఎస్టేటువారు, బాగుపడుతాము. ఈకోర్కె మన్నించండిప్రభో!

" ఎదిగిన రయితుబిడ్డ. "

# జమీందారీ రయితు వోటర్లకు

—:o:—

నెల్లూరుజిల్లా జమీందారీ రయితు సంఘమువారి కరపత్రము.

—:o:—

19.10.29 న మనజిల్లాయందు ప్రారంభమైన రయితు ఉద్యమము నేటికి కొంతవఱకైన ఫలించినందులకు సంతోషించవలెను. రయితు నాయకుల నిర్బంధములతోను, పెద్దూరు గోవిందరెడ్డిగారి వంటి సాహసికుల లాఠీ దెబ్బలతోను, క్రిమినల్ కేసులతోను, ఉద్యమము ప్రారంభమైనను, కట్టకడకు జమీందారీ రయితుల ఓర్పు, అహింసా తత్వము, కష్టముల నెదుర్కొనుట యందుగల, ధైర్యము, అధికారుల మనస్సులు కరగునట్లు చేసి, రయితు ఉద్యమమునందు వారి కంతకుపూర్వముండిన వైఖరిని మార్చి, జిల్లా అధికారుల యొక్కయు, రాష్ట్రాధికారుల యొక్కయు ప్రేమకు పాత్రమైనది. ముఖ్యముగ జిల్లా సూపరింటెండెంటును, ఇరువురు జిల్లా కలెక్టర్లును, రయితుల కష్టములను శ్రద్ధతో పరిశీలించి, పరిస్థితులను స్వయముగా గమనించి కొంతవఱకైన వారియిక్కట్టులను తొలగించుటకు సహాయపడుట వల్లనే రయితు ఉద్యమముయొక్క విజయత్వము ప్రకటితమైనది. జమీందారీ రయితులను భవించుచుండిన విపరీతమైన కష్టములు, మారుమాటాడక అనేక సంవత్సరముల నుండి చెల్లించుచుండిన మొకతాకు రు 75 ల నాటి దుర్భరమగు పన్నులు, తమహక్కులు ఎట్టివో తెలియజాలక, తెలిసినను నేమియు చేయలేక, అనాదినుండి చెల్లించుచుండిన ఇన్కంటాక్సు మొదలగు అక్రమ పన్నులు, బ్రిటిషు పరిపాలనయందెచ్చట కనివిని యెఱుగని పరవతోలుట మొదలగు బానిస చిహ్నములు, ఉద్యమ ప్రచారము వలన ప్రపంచమునకు చాటగలిగితిమి.

జమీందారునకును, రయితునకును గల భేదాభిప్రాయములను నవరించుటకు సాధ్యము కాకపోయినను దిగువపేర్కొన బడిన కొన్ని మార్పులను జమీనాటను అనుభవములోనికి తెచ్చునట్లు వెంకటగిరి జమీందారు ఒప్పుకొనుట శుభసూచకము. (1) వెంకటగిరి జమీందారుగారు నిన్నమొన్నటి వఱకు రయితుల వద్ద వసూలు చేయుచుండిన రూపాయకు 1½ అణా వంతున ఇన్కంటాక్సు ఇకపైన వసూలు చేయరాదు. (2) దేవళ్ళ పేరుతో వసూలు చేయుచుండిన శిస్తుని మేర, కోదండరామస్వామి ఉత్సవము అంతరించినది. (3) కంచలు విక్రయములో పోటాపోటీలు లేకయే ఆయా కంచలను, ఆయాగ్రామస్థులు కొనినచో ఇవ్వవలెను. (4) కంచెముత్తములు హెచ్చింపరాదు. కంచపుల్లరి రెండు వాయిదాలలో వసూలుచేసుకొనవలెను. వసూలుకాక నిలిచినకంచెపుల్లరల మీద అర్ధరూపాయకి మించిన వడ్డీ వసూలు చేయకూడదు. (5) కొండలు కోనలు పూర్వమువలెనే యే అభ్యంతరము లేక మామూలు ప్రకారము మేపుకొనవచ్చును. (6) మేకల పుల్లరి రు 0-5-4 నుండి కొండలు కోనలు మొదలగుచోట్ల రు 0-3-0 కును, లేక్కన చోట్ల రు 0-2-0 కును, తగ్గింపబడినది. (8) కంచెపుల్లరులమీద రు 1-కి 0-1-6 వంతున చట్టవిరుద్ధముగా రయితువద్ద వసూలు చేయుచుండిన ల్యాండు సెస్సు నిర్ణయమగువరకు వసూలు నిలుపబడినది.

పైన కలుగజేయబడిన వసతులు రయితుల కష్టముల హీనభాగమైనను తగ్గింప లేకపోయినవి.

రయితుల కత్యవసరమైనమార్పులు కుమారరాజాగారు విశాలహృదయముతో అంగీకరించినట్లు కంచెల సేఖదాలపద్ధతి అమలులో పెట్టుట (అర్జాజర్వేదు), మేకల పుల్లరిని పూర్తిగా తీసివేయుట, గవర్నమెంటు భూములలో ఎచ్చోటను లేనిమలుము రేట్లను సిస్తులను సర్కారు భూములతోపాటు తగ్గించుట, కాలువలు చెరువుల రిపేరు మొదలగు పెద్ద సమస్యలన్నియు అట్లేయున్నవి. ఇవి అన్నియు పరిష్కారమైనప్పుడే జమీందారీ రయితు ప్రస్తుతపు దౌర్భాగ్యపు స్థితినుండి కొంత తేరుకొన గలడు.

మదరాసు శాసన సభయందు పైన వివరింప బడిన మార్పులను కలుగజేయుటకై ఆంధ్ర రాష్ట్ర రయితు సంఘ కార్యదర్శి యగు శ్రీయుత చలసాని సత్యనారాయణచౌదరిగారిచే తే 31-10-32 దిన ప్రవేశ పెట్టబడిన ఎస్టేటు ల్యాండు అక్టు సవరణచట్టము అంగీకృతమైనచో రయితుల స్థితి కొంతవఱకు బాగుపడగలదు.

జమీందారీ రయితులుండు గ్రామములలో వైద్య సహాయముగాని, విద్యా వసతులుగాని, రస్తాలుగాని, చాలినన్ని లేకపోవుటకు, జిల్లా తాలూకా బోర్డులకు ఇంతకాలమునుండి రయితుల పక్షమున పోవుచుండిన సభ్యులు స్వంత లాభములను ఆశించి కొలది కంట్రాక్టులతో తృప్తిజెంది తమగ్రామముల స్థితిగతులను బాగుచేయకుండుటయే ముఖ్యకారణము.

నెల్లూరు, కోవూరు తాలూకాలకు కలిగిన వసతులు జమీను ప్రాంతములో కలుగవలయునన్నచో సరియైన రయితు ప్రతినిధుల తాలూకా జిల్లా బోర్డులకు యెన్నుకొనవలయును.

మదరాసు శాసనసభయందు చర్చకు రానున్న ఎస్టేటు ల్యాండు అక్టు బిల్లు ఆమోదించునట్లు చేయుటకును, ఇకపై రయితులకు అనర్థకముగా తేబడు బిల్లులను యెదుర్కొనుటకును, శాసనసభయందు వలసినంత పలుకుబడి రయితులు సంపాదింపవలయును. ఇట్టి పలుకుబడికి ఆయువు

(వెనుకొరక 7-వ పేజీలో చూడుడు).

## నారదవార్తలు.

---

పిఠాపురము మహారాజావారు

---

(ఎన్నికలసంబరము.)

"సీ. అపూర్వ లీపూర్వ-లనఁబోక మెల్లపు
ష్పములతావి గ్రహించుపవనమట్లు
అపైరులీపైరు లనఁబోక యెల్లస
స్యమ్ముల దనియించు, జలదుభంగి
అయాలీయాలు లనఁబోక యెల్లదే
శముల వెన్నెలనించు చంద్రునీల
అతీవ్ర లీతీవ్రులనఁబోక యెల్లభూ
తముల భరించు భూతలముమాడ్కి-
ప్రజలనేకరీతిఁ బాలించుప్రభునిచే
బలముగన్న ప్రజల పట్టువలన
నభిమతంబుఁగాంచు నధికృతులకుమీకు
నఖిలగతుల విజయమగునుగాత"

ఈపైపద్యము పిఠాపురం మహారాజావారికి అక్టోబరు 16 తేదీని యిచ్చినవిందుసందర్భమున శ్రీ పి. కేటీ. పార్వతీశముగారు సమర్పించిన స్వాగతపద్యములలోనొకటి. మహారాజావారికి ప్రజలందరు నొకటియేయనియు, మిత్రులు శత్రులు భేదనియు, తన ప్రజలందరినొకేవిధమున పాలించుచున్నాడని పాఠకులకు గ్రాహ్యమగును. అయితే పిఠాపురం తాలూకాబోర్డు ఎన్నికలలో చెలికాని ధర్మారావుగారికి ఏజెంటుగానుండిన విరవ గ్రామపురస్థులు కూచిమంచి వెంకటేశం గారిపొలముకున్ను, మహమ్మదీయ స్థానమున కు నిలిచిన జనాబ్ ఉమర్ అలీషాగారి పొలములకున్ను, ఎప్పటినున్న వసూలుచేసుకొనుచు, నీరుపారనీయ వద్దని గ్రామాధికార్లకు ఉత్తరవులుపంపించినట్లుతెలియుచున్నది. విరవగ్రామమునకునీరు వంతురోజున వెంకటేశంగారి పొలమునకునీరుపెట్టుకొని, కొంతమంది దివానువారివద్దకు వెళ్ళి, పరిక్కాయళ్ళనీరు ఊటలెగినదని మనవిచేసుకొన్నారట నిజమేనా?

చక్రవర్తులఅయ్యారమ్మకుమారుఁడు బ్రహ్మయ్య (వయస్సు35) చక్రవర్తులరాజు (వయస్సు60). వీరిద్దరు, తాలూకాబోర్డుకు, జిల్లాబోర్డుకు పిఠాపురం ఫిర్కానుండి, రాజావారి బావమరదికి రాజావారి అండదారుకు పోటీగానిలిచిన చక్రవర్తుల పద్మరాజుగారికి (పిఠాపురం మునసబు) అన్నదమ్ములు అక్టోబరునెల ఆఖరుకని వారమునపిఠాపురం పశువులసంతలోనుండి నవఖండ్రవాడ(పిఠాపురం నుండి 2 మైళ్ళు)యూరువారినివద్దనుండగా కొందరుపెద్దమనుష్యులు బల్లెయ్యను, రాజావారి మహారాజాగారికి జై లకొట్టవలెనని కొట్టినారట. ఈ విషయం త్రివారికి తెలుసునో లేదో వారికి గట్టిదెబ్బలు తగులుటచే డాక్టరువద్ద సర్టిఫికేటుపొంది, యిప్పటివరకు మంచమునపట్టినారట. పిఠాపురం

---

## కుమారరాజాగారికి ముఖ్యప్రశ్నలు.

---

అక్టులో ఈక్రిందముఖ్య విషయములు సవరణకావలెనని కోరుచున్నాము. దీనికితమఅభిప్రాయం తెలుపవలెను.

1. వర్షప్రతికూలతవల్ల పైర్లు యెండిపోయినా, సాగుబడి కాకపోయినా, మురుగుడుపోయినా! అట్టిఫసలీలలో తప్పక శిస్తు ముజరాయివ్వవలెను.

2. చెఱువులు వగయిరా నీటివసతులను గవర్నమెంటు యింజనీయరువల్ల తనికీచేయించి అవసరమైన మరామత్తులకు గవర్నమెంటువారే యెస్టిమేటువేయించి ఆమొత్తములు జమీందారువల్ల వెంటనే వసూలుచేయించి గవర్నమెంటువారే సదరు రిపేరులు చేయించవలెను.

3. రయితుల పసుధన పోషణనిమిత్తము సాగుబడిభూమికి యిబ్బడిభూమికంచెనుండి అగ్రహారిజర్వుడు (శేఖజాలు) క్రింద మినహాయించి రయితుల స్వాధీనపరుపవలెను. తక్కినకంచెభూమిని రయితులు కోరితే స్వల్ప రేటుతో పట్టాకు యివ్వవలెను.

---

మహారాజావారుమహ్మదీయులనిప్రతిటపటిని గూర్చి మహారాజావారు ఏమి సెలవిస్తురో?

పిఠాపురంతాలూకాబోర్డు ఎన్నికలకుశ్రీ చెలికానివెంకటధర్మారావుగారు రాజాగారిపక్షమునకు ఎదురుగానిలిచిరి ఎన్నికలలో వీరిఅల్లుడుగారు లక్ష్మీనరసాపురం శ్రీరాణీరావు రామయమ్మారావుగారి దత్తపుత్రుడు, వేంకటగిరి మహారాజావారి వ్యాంగకు మాయను, మాయగారికి సహాయము చేయుచుండగా, వెంకటగిరికిమహారాజావారి వద్దనుండి జాబువచ్చినదట. పిఠాపురం మహారాజావారికి క్రోధముపుట్టించు కార్యముచేయకుండవద్దని అందుసారాంశము. రమ్మని గారికిట్లు జాబువ్రాయుట వారిసత్యమునకు పిఠాపురంవారు దాహానేయుచున్నారా? లేక జమీందార్లు అధిపత్యముపహించుటకా?

## యిక్కడ గూడా వీరి ప్రవేశమా!

—o—

మైన్ ప్రెసిడెంటుగారు జిల్లాబోర్డులో జరిగించినదివాలకన్నా, శిల్లాపనాటకాలను నూడదర్శిస్తేత్వం బట్టించడం.

మొన్న నెల్లూరునటులు అనుగదుర్గందాలతో "పద్మావతి,, ఆడతోటే సమయానికి "విశ్వనాథభట్టును" (జిల్లాబోర్డు చేతికింది ఒకటీచరు) సాహెబుగారిపలహాతో వెంకటగిరికి రప్పించి నాటకంనిలపాలనిప్రయత్నించడంజాస్తే "ఆసామ్యమదిష్వ కథకథ్త" అన్నట్లున్నది. "అధికారంలేమునందు జాడవలెగావాయమ్య సౌభాగ్యముల్,, అన్నట్లు తర్వాత గదా వీరికథ బైటబడేది. వీరెన్ని తేసినా నాటకం మాత్రం ఉత్తరాదివారికంటె బాగుండని పేరొచ్చింది.

తిరుగా వీరు నూరారపేటలో 16 తేది యిదేనాటకం ప్రదర్శిస్తారట అక్కడేమి అభ్యంతరాలకల్పిస్తారో రామన్నగారు

"విమర్శకుడు"

---

కాకినాడ తాలూకాబోర్డుకు తిమ్మాపురం పిర్కానుండి కొట్టికొండ వెంకటాద్రి(రా)గారికి పోటీగం దేవసంతరాయుడు(గారు)మునిపిఠాపురం ఏస్టేటువారిపక్షముచే బందేవసంతరాయుని (జస్టిసు) నిలిపిరి. పిఠాపురంవారికాజ్జెరాయ వాదేర్రిపురుష్యాం పుగారు కాకినాడ తాలూకాబోర్డుకు అభ్యర్థులుగా నిలుచుటకు ప్రయత్నించి,వసంతరాయుని, అతనితో నిలిచినఉడేలలక్ష్మయ్య (పొలిటికల్)సభ్యులనుగ గాయివ్వవలని నిర్మొగమాటముగా చెప్పిరట. ఆమేమునుకూడరాజావారి బలముతో నిలిచిన యితర సభ్యులుకూడ స్పష్టముగ చెప్పిన, యికముందుమహారాజావారు ఎన్నికల రంగములోనికి దిగరేమో?

నారదుడు.

---

జమీందారీరైతు.

శనివారము.

౧౦—౧౨—౩౨.

# ఎన్నికలు—రైతుబాధ్యత.

—:o:—

రంగనాయకులు.

—::—

భారతదేశపు రాజ్యాంగమంతయు, భారతీయుల వశమగుటకుగాను, దేశభక్తులు, దేశసేవకులు వేలకొలది కారాగారములందు తపస్సు చేయుచున్నారు. మరెందరో దేశమునందెల్లెడల, స్వరాజ్యము, స్వరాజ్యము అని ఘోషపెట్టుచున్నారు. కొందరు రౌండుటేబిలునందు, మరికొందరు అస్సెంబ్లీయందు, భారతదేశమునకు, ఏవిధముగ రాజకీయవిముక్తి కల్గించుటో విచారించుచున్నారు. మనయాతురత గమనించియే బ్రిటీషువారును, స్వరాజ్య సాధను నిర్మించుటలో మన సహకారమును కోరకతప్పినదిగాదు. ఏమో, దేశభక్తులతప ఫలితముగా, దేశసేవకుల సేవాఫలితముగా, యెల్లర సహకారముచే స్వరాజ్యము లభ్యముకానున్నది.

ఇట్టి స్వరాజ్యసంసిద్ధి కల్గినప్పుడు, భారతశాసనసభవారు, కేంద్రరాజ్యాంగమునకు, మద్రాసు శాసనసభవారు మద్రాసు రాష్ట్రీయ ప్రభుత్వమునకు తగిన శాసనములను నిర్మింప హక్కు పొందెదరు. ఈ శాసనసభలకు బాధ్యులై వారిచే నెన్నుకొనబడినవారే మంత్రులై ఆయాప్రభుత్వముల నడుపుచుందురు. ఆప్రభుత్వములే, మనదేశపు ప్రజాసామాన్యపు జీవితమున కత్యంతావశ్యకమైన, శాంతిభద్రత కల్గించి, వ్యవసాయ, వాణిజ్యముల నభివృద్ధిపరచి, కార్మిక కర్షక ప్రజలజీవితమును శోభాయమానముగ జేసి, దేశమున కన్నివిధముల సుఖమును సిద్ధింపజేయ ప్రయత్నించును. కనుక ఈప్రభుత్వములను ప్రాణసమానమైన, శాసనసభలకు ప్రజలు, తమ ప్రతినిధులనే పంపుకొనవలయును. అట్టిప్రతినిధుల నెన్నుకొనుహక్కు ప్రజాసామాన్యమున కివ్వబడినది. ప్రజలు, ఎట్టివారిని పంపినచో, అట్టి శాసనసభలేర్పడి అవ్విధముగ ప్రభుత్వములు సాగుచుండును. అనగా, ప్రజలు, తమతరపున దుర్మార్గులగాని, అవినీతులగాని, అసమర్థులగాని, సభ్యులుగా పంపినచో, అచ్చటచ్చట మునిసిపాలిటీలలో జరుగుచున్నట్లు, అన్యాయముగ పరిస్థితులేర్పడి, వోటరులకు వంచనము గల్గును. అట్లుగాక, సమర్థులైనవారిని, నీతిపరుల, ప్రజాసేవకుల బంపుచో, రయితులు, ప్రజలయొక్క కష్టనిష్టూరములు తొలగించుటకు ప్రభుత్వము పూనుకొను. ప్రజలెగనుక, తమజాతికి, తమవృత్తులకు, జీవితమునకు సుముఖులై, తమలో పుట్టి పెరిగి తమమధ్యజీవించుచూ, తమకష్టసుఖముల నెరింగి, తమమేలే వాంఛించుచూ, తమసేవయందే నిమగ్నులైనవారిని యేరికోరి, యెన్నుకొనినచో, తమజాత్యభివృద్ధికై శాసనసభలు, ప్రభుత్వములు, తప్పక ప్రయత్నించును.

ఈసత్యమును గమనింపక, రయితులును, తదితర ప్రజాసామాన్యమును, అనేక ప్రాంతములందు, ముఖ్యముగా, జమీందారీభాగములందు, స్వరాజ్యమింకను వచ్చినదన్న సంగతినే గమనింపక, తమజమీందారులే తమప్రభువులనుకొని, మోసపోవుచున్నారు. తమజమీందారులుకూడ తమతోపాటు వోటరులేయనియు, తమచే యెన్నుకొనబడువారే, శాసనసభకుగాని స్థానికసంస్థలకుగాని, సభ్యులగుదురు కాని, జమీందారు లయినంతమాత్రమున సభ్యులుకారనియు ప్రజలు తెలుసుకొనుటముఖ్యము. పట్టుతాపత్తులు పైనవేసుకొని, హంసతూలికతల్పములందుయ్యాల లూగుచూ లక్షలకొలది ధనముపొందియున్నంతమాత్రమున, జమీందారులకు ప్రత్యేక ఆధిక్యత రాజ్యాంగమందు కలుగరాదు, కలుగజాలదు. రయితులెవ్వరి నెన్నుకొనిన, యెవ్వరికి పట్టముగట్టిన, వారేరాజ్యాధికారముబొంద నర్హులగుచున్నారని ప్రజలు గ్రహించుట అవసరము.

మరియు, రయితులు, తమస్వజాతీయులనే శాసనసభలకు, తాలూకా జిల్లా బోర్డులకు ప్రతినిధులుగా పంపించుకొని, వారికేరాజ్యాధికారమును ఇప్పించుకొనకపోయినచో, తమకు కావలసిన, రాజ్యాంగపు యవకాశముల, లాభముల పొందజాలరు. రయితుజాతియొక్క వ్యక్తిత్వ ప్రకటన, రాజ్యాంగసేవాసక్తి, ప్రజాకార్యనిర్వహణశక్తిని ప్రకటించుకొనుటకు, రయితులు, రయితునాయకులనే శాసనసభలకు, స్థానికసంస్థలకు, పంపినప్పుడు యవకాశము కల్గును. దేశమునందెల్లెడ, జమీందారులు, రయితులకంటెను గొంతకట్టి తమస్వప్రతిభనే ప్రకటించుకొనుచూ, తమగ్రామములు, అడవులు, కంచెలు, తదితర అధికారపు సొత్తులనాధారపరచుకొని, రయితులగంతగొండిచేయుటకుగాడజాలక, శాసనసభయందలి, జిల్లా తాలూకా బోర్డులందలి సభ్యత్వముల, తమకు, తమ తాబేదార్లకు, మిత్రులకు సంపాదించుకొన ప్రబల ప్రయత్నములు చేయుచున్నారు. రయితులు జమీందారుల మాయలకులోనుగాక, తమజాతివారినే, తమసేవకులనే, తమనాయకులనే, యెన్నికలందు బలపరచి, తమవృత్తిని, జీవితమును బలపరచుకొనవలయును.

రయితులు బాగుపడుట జమీందారులకు శ్రేయోదాయకమని జమీందారులు గ్రహించుటలేదు. రయితుసంఘములను, అటవీపంచాయతీలను జమీందార్లేర్పరచరు. శిస్తు ముజరాలు జమీందారులివ్వ తలంచరు. తేటాకపు మరమ్మత్తులు చేయుచుట జమీందారులకు కంటకింపు, పసువృద్ధి జమీందారులకు పట్టదు. పంటవృద్ధి జమీందారులకు అగత్యము లేదు. వారికి కావలసినదెల్ల, రయితులన్నిగిల్లినను, రైతుల భూములు పాడుపడినను, రైతుల పశువులు క్షీణించినను, వారి శిస్తు, అధిక శిస్తు, హెచ్చు శిస్తు. ఇట్టి రయితు జాత్యభివృద్ధికి వ్యతిరేకులై విర్రవీగుచున్న, జమీందారులకుగాక, రైతులు తమ రైతునాయకులకే తమవోటులనిచ్చి, తమవృత్తి, తమదేశముయొక్క యభివృద్ధికి ప్రథమ సోపానము వేయుదురుగాక.

---

## ఎన్నికల హాయిదా

---

తిరుగా నెల్లూరుజిల్లా లోకల్ బోర్డుల ఎన్నికలు జనవరి తే 5 దికి మార్చబడుట విచారకరము. అభ్యర్థులు వ్యయ ప్రయాసలకులోనై చేసుకొన్న ఏర్పాట్లన్నియు భగ్నమైనవి. ప్రభుత్వమువారు సైతము ఏర్పాట్లన్నియు చేసిరి. ఎలక్షన్ తేది మార్చబడదని తే 6 దిన మద్రాసు లోకల్ బోర్డుల యిన్‌స్పెక్టరు వద్దనుండి జిల్లాబోర్డు వారికి తంతివచ్చుటయు, కుమారరాజాగారు తే 7 ది ప్రధానామాత్యులు బొబ్బిలి రాజాగారిని నాయుడుపేట స్టేషనులో కలుసుకొని సంప్రతించి వెంటనే కలెక్టరువారితో సంప్రతించుటయు, 8 వ తేదీనాడు మార్చబడినట్లు అధికారులకు వుత్తర్వువచ్చుటయు, చూడగా కుమారరాజాగారి ఉద్దేశ్యమునకు వ్యతిరేకముగా ఏమే [illegible]యము జరుగగదాయని అనుమానము కలుగుచున్నది. మారుమూలలకు ప్రకటనములు సంయితము చేరుటకు వీలులేనంత అన్యవధిగా మార్చుటవలన ప్రజలు అత్యంతకష్టనష్టములకు గురిగాకతప్పదు. కుమారరాజాగారి ప్రచారము సరిగా లేదని వారికొరకు జిల్లానంతటిని కష్టముల పాలై[illegible]యుట తగినదని. ప్రజాశయములకు విరోధులగు జమీందారులు మంత్రులయినయెడల ఇంతకంటె మంచిఫలితములు ప్రజలకెట్లు చేకూరగలవు?

## స్వీకారము.

---

ఆంధ్రపత్రికాశిక ప్రథమ సంచిక వందనములతో నందుకొంటిమి. ఇది ప్రతి ఆదివారము ప్రకటింపబడును. దీనిచందా రు 2-6-0లు. ఆంధ్రమున పత్రికలు లేని కాలమున ప్రారంభించి 45 సం॥ల నిర్వాహకముగా కలము నడిపి స్వర్గమునలంకరించిన పార్థసారథినాయుడుగారి మనోవాంఛితమును నెరవేర్చిన నేటివ్యవస్థాపకులు వందనీయులు.

---

## కుమారరాజాగారికి యక్షప్రశ్నలు.

---

పొట్లపల్లి గురవప్పనాయుడు గారిని రయితు సంఘాధ్యక్షునిగా ఉండొద్దు రాజీనామా యిమ్మన్నది నిజమా, అబద్ధమా?

రయితు సంఘాలు వుండకూడదని మీకు యిష్టంలేదా?

వెంకటగిరి జమీందారీ రయితు సంఘాధ్యక్షుడు గురవప్పనాయుడుగారి మీద మీరు పోటీ వేయుటకు ఇదే కారణంకదా?

రయితు సంఘాన్ని పెట్టగలిగిన వీరు మీ చేతికింద కొచ్చియున్న వీరికి పోటీ లేకుండా చేసియుండగలరే! ఎందుకు రైతుసంఘముల పై మీకీకసి?

జమీందారులు 30 ఏండ్లనాడే చెన్నపురిలో సంఘము పెట్టుకొంటిరే! ఆ సంఘములో మీరు చేరారని మిమ్ములను మేము బహిష్కరించినామా?

---

## కలెక్టరువారు గమనించవలసిన విషయం.

---

వెంకటగిరి తాలూకా వల్లివేడు గ్రామస్థులు ఈ సంవత్సరం కంచె పుల్లరికట్టినారట. దానిలో ఇకకంటూ ఎన్నిగాని, ల్యాండు ఎన్నిగాని, తగ్గింపు ఎన్నిగాని ఫసలీ ముగ్గురం కట్టుకొన్నారట. అడిగినవారికి తగ్గిమంచరు, అడుగనివారికి పూర్తి ముక్తము [illegible] చేయుచున్నారు ఎక్కువవారి అక్రమముల రైతు లెరుగుచున్నది. కలెక్టరు దొరగారు ఇట్టి అక్రమ విధానముల రూపుమాపెదరుగాక యని ప్రార్థన.

ఇట్లు,
కె. గోవిందరెడ్డి.

---

## రంగనాయకులగారి రాక.

---

రంగనాయకులుగారు 3 తేది నెల్లూరువచ్చి బుచ్చిరెడ్డిపాలెముపోయి, నవ్వెప పాలిటెక్న వారి [illegible] చూచి [illegible]లో మాట్లాడి 4 తేది నెల్లూరువచ్చిరి. ఈసాయంత్రం తిక్క రాజువారి సత్రముకద్ద హరిమలగార్చి ఉపన్యసించిరి. 5 తేది జిల్లా అధికారులతో మాట్లాడిరి. 6 తేది ఉదయం వెంకటగిరివెళ్ళిరి. అపరాహ్ణం కిసాను సుంటకువెళ్ళిరి. అచ్చట వేలకొలది రయితులకు రాజకీయముతో రయితు పరిస్థితుల సంబంధమును ఆవశ్యకమును గూర్చి తెలియజెప్పిరి. 6 తేది రాత్రి వెంకటగిరికి వచ్చిరి. 7 తేది మధ్యాహ్నం అల్లివరము, వేములవెళ్ళి రయితులతో మాట్లాడి రాత్రి తిరుగా వెంకటగిరి వచ్చిరి. 8 తేది ఉదయం పాలెం, కొండాపురం, వెంగమాంబ గ్రామములకువెళ్ళిరి. ఈ ప్రదేశములలో వేలకొలది స్త్రీలు, పురుషులు, బిడ్డలు సహా అత్యాశ్చర్యము [illegible] రయితుల కడగండ్లను [illegible] ఆరాత్రి వెంకటగిరి చేరి. అచ్చటలో [illegible] జమీందారీ రయితులపై [illegible] చూడవలెననిగా చెప్పిరి. 9 తేది ఉదయం బస్సులో గూడూరు వచ్చి యచ్చట రైలులో బెజవాడ వెళ్ళిరి. (ఒకవిలేఖరి)

# జమీందారుల వుత్తరవైతే దాంపత్యమైనా మానుకో వలసిందేనా అంతేతప్పా?

—:0:—

మల్లిశెట్టి వెంకటక్రిష్ణయ్య,

—:0:—

ఆంధ్రదేశములో పేరెన్నికగన్న జమీందారీ పట్టణములలో వెంకటగిరి యొకటియనుట నిర్వి వాదాంశమే. ఒకానొకప్పుడిచ్చట ఆంధ్రభాషా సరస్వతి కూడ విజయస్థంభికలతో నలరారుచుండినది. కలము పొలమును జయభేరీ ధ్వనులతో మ్రోగినవి. అవికేవలము కోలాలు. యిటీవలనవన కర్తాను షట్టిపట్టణమున జీవనోపాయమునకు తిరిగినగతి లేనిదేమున్న, యిందలి మాదినవారు ప్రజలు జమీందారు ల సేవానిష్టులై నగాని గ్రామవాసములు జరుగుట దుర్లభంబని గ్రహింపదు కాలము గడుపుచున్నారనుట చింత్యమే. ఆకలి, ఆకలి యని యేరేళ్ల అల్లాడు పరమదారిద్ర్యముచేత నీవకార్యప్రవర్తి నవలంబించి నంతనే మానవునికి స్వాతంత్ర్య మబ్బునా? నేడు నానాటికు ఆకలి చిచ్చులో కుమిలి, కుమిలి కృశించుచుండు కడుపులలో యున్నశక్తులోని కాపుగను చేయుచున్నారు. తమనిర్బంధ జీవితమునల న ధర్మ మార్గావలంబకు లకుగూడ అధర్మమునకు లోనయి యుద్ధ వలసిన కర్మ సంప్రాప్తించినను, "God helps the man whose heart euer changes with the world." అను సామెతే యుండనేయున్నదిగదా. యికమీద ఎక్కువనాళ్లు యేలోకొంత వరకు స్వతంత్ర జీవనోపాయము గలిగిన వారి అవస్థ మరింత యధికమే. స్వదేశముమీద అభిమానము కనుపరచినట్లు మాట్లాడినా అవిధేయులపట్టిలో చేరతారు. చేరినా, యేకోవిధముగా కోర్టులకు యెక్కించి వారివద్దయుండు నాలుగు కాసులను రాల్చేవరకు నిద్రయెక్కడిది?

ఇదియిట్లుండగా బ్రిటిషు ప్రభుత్వమువారు మనకొసంగిన స్థానిక స్వపరిపాలనము నందైనను శ్రద్ధవహించి సదుపాయము గలుగు ధంగి ప్రయత్నించెదమన్న లక్ష్యమేమే కుమారరాజాగారి, రెండో నాయనగారి కెలవులు యింటింటి వాకిటి శంఖము లు ఘోషించుచుండునే! కొన్ని సందర్భములలో అసలు కెలవులకుముందే నౌకరుల కెలవులు ప్రవహించుచుండును.

హిందూదేశము నేకచ్ఛత్రముగా పరిపాలించిన సుజాదమ్మకీయ మహారాజునే పిచ్చివాడని వర్ణించిన చరిత్రకారులవంటి వారు నేడు లేకపోలేదు. గాని కాలము మారినది. ప్రజాహితములగు సంస్థల యందు ప్రభుత్వమువారొసంగిన హక్కులయందు గూడ నిర్బంధములు గలుగునప్పుడు, "జమీందారుల వుత్తరవైతే దాంపత్యమైన మానుకోవలసిందేనా అంతేతప్పా"?

తాలూకా జిల్లాబోర్డు యెన్నికలు సమీపించుచున్నవి. కావున,

ఓ రయితు మహాశయులారా,

ప్రాతఃకాలమునుండి సాయంకాలము వరకు వసుంధరను సశ్యశ్యామల మొనరించి, లోకమందలి సర్వకళ, సకల జీవములకు అన్నప్రదాతలగు మిమ్ములను, యీ డీక్రీల అములులు, ముజరాల నిర్వ హణుట, పశువులను కంచెలకు పోనివ్వమనుట, మొదలుగాగల గ్రుడ్డి బెదరింపులు యేమిచేయ గలిగినవి! యిప్పుడు యేమియు నర్వ గలవు? ఆంగ్లేయ శాస్త్రకారుడన్నట్లు "Fear not in a world like this and thou shalt know ere long, know how sublime a thing it is, to suffer and be brave, యెట్టికష్ట పరంపరలనైనను ధైర్య సాహసములతో నెదురొక్కొనిన వెనుక అందలి సౌఖ్యమును నీవే అనుభవించగలవు. జమీందారులను తిరస్కరించమని యిచ్చట యెవరును ప్రబోధించుటలేదు. వారి శిస్తులను చెల్లించవద్దని మరెవ్వరు ప్రచారములు సలుపుటలేదు. బ్రిటిషు ప్రభుత్వమువారు మీ కొసంగియుండు హక్కులను మీ మేలుకొరకు వినియోగించమని కోరుటయే నాపని. యెవరివలన మీరు అణగద్రొక్కబడి, పీల్చిపిప్పి చేయబడి కవాకారులైయున్నారో, అట్టి జమీందారీ పక్షమువారు యీ లోకల్ బోర్డుల పీఠములనధిష్టించబోవుచున్నారని హెచ్చరించుచున్నాను. యిప్పటికైనను మేల్కొని, యీ యెన్నికల సందర్భములలో భయము గొల్పుయెట్టి నాటకములు మీ యెదుట ప్రదర్శించినను, మన రయితు సంఘము వారిచే ఆమోదింపబడిన సభ్యులనే యెన్నుకొందురుగాక యని మిమ్ములను ప్రార్థించుచు, ఆ దయామయుని గూడ వేడుచున్నాను.

"ధర్మము యెన్నటికైనను జయమేకదా."

—

## వాఖ్యలు.

—

న్యాయముగను మెలగు పంతకరకు నిష్పక్షపాతముగను ప్రవర్తించు ప్రభుత్వోద్యోగిని ప్రశంసించుట వెంకటగిరి ప్రత్యేక పరిస్థితులనుబట్టి నేరముగా

కేని, ప్రస్తుతము వెంకటగిరిలో స్పెషల్ డ్యూటీకై నియమింపబడిన పోలీసు ఇన్స్పెక్టరు శ్రీ వాసుదేవ రావు నాయుడుగారు, జమీందారుగారు కంచెలను రయితులకు కౌలుకిచ్చు విషయమున ఆపాది ఆచార ములననుసరించునట్లుచేయుటయందు పడిన శ్రమకును వినయశాశక్తికిని, సౌజన్యమునకును వారిని అభినందించెదము.

* * *

ఈ ఫసలీ కంచెల విషయమున గత నెల 14, 15, 16 తేదులందు ఏర్పడిన విషమ పరిస్థితులను అతిసూక్ష్మ దృష్టితో పరిశీలించి, రయితుల యాక్రందనమును ఆలకించి రానున్న కష్టములనుండి తాత్కాలికముగ నైనను యిబ్బందుల తీర్పగలిగిన

> ## త్రిలింగ.
>
> —
>
> మత, సాంఘిక, ఆర్థిక, రాజకీయ పారిశ్రామిక విషయముల నిష్పక్షపాతముగ చర్చించు వార పత్రిక. సంవత్సర చందా రూ 2½/- మాత్రము. వలయువారీ క్రింది చిరునామాకు వ్రాసి తెప్పించుకొనుడు.
>
> మేనేజరు
>
> "త్రిలింగ"
>
> 323, మైలాపోర్టు,
>
> తెండియార్పేట, మద్రాసు.

మండలాధికారులగు జిల్లాకలెక్టరుగారిని జిల్లాపోలీసు సూపరింటెండెంటుగారిని రయితుల పక్షమున ప్రశంసింపవలసి యున్నది. సముఖమున నిరాకరింపబడిన కంచపుల్లరి మెమోరియలులు, మనిఆర్డరు ద్వారా పంపబడగా, అవియు నిరాకరింపబడు స్థితియందుండు పరిస్థితులలో నైయాధికారులు శ్రమకోర్చి వెంకటగిరికి విచ్చేసి రయితులను జమీందారుని ఒక్కచో చేర్చి కంచల విషయస్థితిని తాత్కాలికముగా నైన తప్పించి, రాజా పుల్లరి మెమోరియలను గైకొని రయితులకు మామూలు కంచలివ్వునట్లు చేయగల్గుటయే వారి కార్య దీక్షను ప్రకటించుచున్నది. ఎవరెట్లుండినను ఉద్యోగ ప్రారంభమునుండి జిల్లాయందలి ఉన్నతాధికారులందరు న్యాయపక్షమున సుముఖులుగా నుండుట రయితుల యదృష్టమే!

## లోకల్ బోర్డులు—పోలింగు స్టేషనులు.

పార్టీవారి కనుకూలముగ ప్రతితాలూకా, జిల్లాయందును, సర్కిళ్ళు, పోలింగుస్టేషనులు యేర్పాట్లు జరిగినవి అని అన్ని పత్రికలు ఘోషించుచున్న విషయ మందరికి తేటతెల్లమగుచున్నది గదా? దానిని గూర్చి ప్రతి జిల్లా, తాలూకాలయందు జరిగిన అన్యాయము లిచ్చోట ప్రచురించుటకు వ్యవధి లేకున్నను, నెల్లూరుజిల్లా కందుకూరు తాలూకా పాకల, శింగరాయకొండ, సర్కిళ్ళలోని పోలింగులను గూర్చి మూడుమాటలతో వివరించెదను.

పాకల సర్కిల్ లో పాకల, ఊళ్ళపాళెం, బింగినపల్లె, శింగరాయకొండ, మొదలగు గ్రామములుగలవు. శింగరాయకొండ రైల్వేస్టేషను, శింగరాయకొండలో రెండు సత్రములు, మంచినీళ్ళబావులు, భోజనఫలహార హోటళ్లుగలవు. అదిగాక శింగరాయకొండ అన్ని గ్రామములకు మధ్య యుండుట చేతను, పై వివరించిన వసతులుగలిగి యున్నందువల్లను, ఇంతకు ముందు లోకల్ బోర్డులేగాక మద్రాసుశాసనసభ యెన్నికలుగూడ శింగరాయకొండ పోలింగుస్టేషనుగా నిర్ణయింపబడినది. యీ సంవత్సరము జరుగబోవు లోకల్ బోర్డు ఎలక్షనులో శింగరాయకొండను తప్పించి సముద్రతీరమున నొక మూల ఎట్టివసతులు లేక యుండు ప్రస్తుత తాలూకాబోర్డు ప్రెసిడెంటు మ. శ్రీ. ఎ. అబ్బాయి నాయుడుగారి వాసస్థలమగు ఊళ్ళపాళెం గ్రామములో పోలింగుస్టేషనును నిర్ణయించిరి. అది న్యాయసమ్మతమైనపనిగాదనియు, శింగరాయకొండకు గూడ నొక పోలింగుస్టేషనును దయ చేయించవలయునని కందుకూరు తాలూకా వాస్తవ్యులగు శ్రీ బత్తుల పెరుమాళ్ళునాయుడుగారు, మద్రాసు లోకల్ బోర్డుల యినస్పెక్టరుగారి కొక మహజరునంపిరి. అందులకు శ్రీ వారంగీకరించి జూన్ నెలలో శింగరాయకొండకు గూడ నొక పోలింగుస్టేషనును దయచేయించిరి. గాని తిరిగి నొక్క మాసములోనే పై ఆర్డరును రద్దుపరచి శింగరాయకొండకు పోలింగుస్టేషను నిచ్చుటకు వీలుగాదని యొక ఉత్తర్వును జారీ చేయించుటకు కారణములు చదువరులే యూహింతురుగాక.

తరువాత బత్తుల పేరారెడ్డి పూసూరు అచ్చిరెడ్డిగార్లు సదరు పోలింగువిషయమై శ్రీ యినస్పెక్టరుగారి కొక మనవిపంపిరి. గాని శ్రీవారు వారిమనవిని అంగీకరించుట కాలస్యమైనదని కొట్టివేసిరి. రాజధానియందలి లోకల్ బోర్డుల ఉన్నతాధికారియగు శ్రీ యినస్పెక్టరువారే అట్టి ఉత్తర్వును జారీ చేయించిన నింక విన్నవించుకొనుట యెవ్వరికి. కంచెయే చేనుమేసిన కాయువారెవ్వరు "దిక్కులేనివారికి దేవుడే దిక్కు" అనుసామెత ననుసరించి పై రెడ్డిగారలిరువురు సెప్టెంబరు 22 తేది మద్రాసు హైకోర్టులో నొక మెండమస్ (Mandamus) పిటిషన్ దాఖలు చేసిరి. దానిని శ్రీ గౌరవనీయులగు జె. స్టోనుదొరగారు అక్టోబరు 4 తేదికి వాయిదా వేసిరి. గాని శ్రీ యినస్పెక్టరు వారుగాని, వారి తరఫున వకీలుగాని కోర్టును హాజరుకారైరి. చూచితిరా? చేసినతప్పులు బలీయములైన వెనుచో దిద్దుకొనుటకుగూడ మిగులకష్టముగనుండును. అందుచేత శ్రీ జడ్జిగారు శింగరాయకొండ పోలింగుస్టేషనుకు ఉత్తర్వు దయచేయించి, రు 35/-లు పై రెడ్డి ప్రముఖులకిచ్చు లాగున డిక్రీచేసిరి. పిటిషనర్ల తరఫున శ్రీ టి. యస్. స్వామినాధ అయ్యరుగారు వాదించిరి.

సదరు డిక్రీ మొత్తము రు 35/-లు చెల్లించవలయునని పై వాదుల అడ్వొకేటుగారు, రెండుమూడు పర్యాయములు ఉత్తర మూలకముగ హెచ్చరించినను, శ్రీ యినస్పెక్టరువారు చెల్లించరైరి. అందుచేత నవంబరు తే 5 ది ఆ డిక్రీ మొత్తముకు (Execution) ఎగ్జిక్యూషన్ కు పెట్టగా వడ్డి పెరిగి రు 95 అయినది. ఆ మొత్తము రు 95 చెల్లించమని అడ్వొకేటుగారు తే 9-11-32 ది యొకఉత్తరమును శ్రీవారికి పంపుచూ పై మొత్తమును యిరువది నాలుగు గంటలలోపల కట్టనిచో, ఆస్తిని జప్తీ చేయించెదమని [illegible]. అందుచేత శ్రీవారు [illegible] రు 95 నవంబరు తే 10 ది గం॥ 12 లకు హైకోర్టులో అడ్వొకేటుగారికి చెల్లించిరి.

చదువరులారా! వింటిరిగదా? శ్రీ యినస్పెక్టరుగారి ఉత్తర్వులు దానికి గలిగిన ఫలితములు; ఈ విధముగా రాజధాని యందలి ప్రతి జిల్లాయందును, ప్రతితాలూకాలోని ప్రతిసర్కిల్ యందును యెంతమంది యిట్టి అన్యాయములవల్ల అల్లాడుచున్నారో మనము చెవులార వినుచున్నాముగదా? ఇకనైనను గవర్నమెంటువారు పేదవారల మొర ఆలకించి, తగిన కట్టుదిట్టములో నర్పు చలయునని కోరుచూ యింతటితో విరమించుచున్నాను.

"ఒక ఓటరు"

---

(2-వ పేజీ కొరవ)

ప్రెసిడెంట్లు తాలూకా జిల్లాబోర్డులే యని అందరికి తెలియును. కావున రయితు సోదరులు వెంటనే మేల్కొని, తమ ప్రయత్నములందెట్టి కష్టములు సంభవించినను ఎట్టి యొగమాటములు అడ్డువచ్చినను రయితుల శ్రేయమునే మనస్సున యుంచుకొని, రయితుల కొరకెవ్వరు బాధపడిరో అట్టివారికే తమవోట్లను యెన్నికలలో యిచ్చి రయితు సంఘమును బలపరచెదరని ప్రార్థించుచున్నాము.

## నకలుమందులను చూచి మోసపోకుడు.

నలుబది సంవత్సరములుగా ప్రఖ్యాతిగాంచినది. కేవలము బాధసాధని.




తలనొప్పుల మాన్పును, వాపులతోటి బొప్పును, పార్శ్వపు నొప్పుల శాంతపోలును, పొట్ట నొప్పిని, తేళ్లుకుట్ల ఛేదించును, నొప్పుల రూపుమాపును, దగ్గును తగ్గించును, జలుబును తొలగించును.

మద్రాసు, మైలాపూరు రాష్ట్రీయులకు
కులశేఖర ఏజంట్లు,
స్మాల్ ఆయిలు కంపెనీ,
6, బందరువీధి, మద్రాసు.

అమృతాంజనం డిపో,
మద్రాసు, బొంబాయి,
కలకత్తా.


## ఓటర్లకు విజ్ఞప్తి.

—o—

రైతు సోదరులారా!

నేను సూళ్ళూరుపేటఫిర్కా జిల్లా బోర్డు స్థానమునకును, కల్లూరు తాలూకా బోర్డుస్థానమునకును, మీ రైతు సర్వవిధముల అహర్నిశము పాటుబడుచున్న జమీందారీ రైతుసంఘముచే నియమింపబడితిని. రైతు సంఘము స్థాపించిన దాదిగా కార్యనిర్వాహకవర్గములో ఇంతకాలమున్నా వెంకటగిరిసభల లనంతరము దానికార్యదర్శిగాను, యథాశక్తి సేవచేయుచునే యున్నాను. ప్రస్తుతము జిల్లాబోర్డులోనుండు పక్షములో ఉత్తమమైన రైతుపక్షమున చేరి నాశక్తి వంచనలేక సేవజేసెదను గాన దయయుంచి మీ వోట్లు నొసగినన్ను గెలిపింప ప్రార్థన.

ఇట్లు,

బద్దెపూడి వెంకటనారాయణ రెడ్డి

## వెంకటగిరి కుమారరాజాగారి నామినేషను తగాద,

—o—

శ్రీ వెంకటగిరి కుమారరాజాగారు జిల్లాబోర్డుకు అభ్యర్థిగా డిప్యుటి కలక్టరు ఆఫీసరువారి దగ్గర దాఖలుచేయబడిన నామినేషను ఫారములోవున్న దస్తూరి చెల్లతగినదికాదనిన్ని తే 15-11-1932 ది పరిశీలన నిమిత్తమయి జిల్లాబోర్డు ఆఫీసు నోటీసు బోర్డులో నామినేషనుల జాబితా లేకపోవుటచే పరిశీలన సమయమందు ఆక్షేపణలు చేయుటకువీలు లేకపోయెననిన్ని, డిపాజిట్టును కలక్టరు ఆఫీసరువారివద్ద చెల్లింపక ఖజానాలో చెల్లించినారనిన్ని, మొదలైనకారణములచే కుమారరాజాగారి నామినేషను చెల్లతగినదికాదనిన్ని కాన వారినామినేషనును రద్దుపరచమనిన్ని, పోట్లపల్లి గుంటప్ప నాయుడుగారు స్థానికస్వపరిపాలన ప్రభుత్వశాఖ కార్యదర్శిగారికి పెటీషను దాఖలు చేసిరనియు, ఆ పెటీషను త్రోసివేయబడిననియు, జిల్లాకోర్టులో దావా దాఖలవుననియు తెలియుచున్నది.





## వ్యవసాయకులపాలిటి వరప్రసాదిని.

హిందూదేశములోని నూటికి ఎనుబదిమంది జనులుగానున్న ప్రజాసమూహముయొక్క పత్రిక. ఆంధ్రదేశములో గ్రామగ్రామములలోను, ఇంటింటను రాజిల్లుచుండు పత్రిక. వ్యవసాయము, సహకారము, గ్రామపునర్నిర్మాణము మొదలగు విషయములపై సమాలోచనగు వ్యాసములు, వ్యవసాయపు సామెతలు, వ్యవసాయపు పంచాంగము, వ్యవసాయ పదార్థముల కొనుగోలు, అమ్మకము, మొదలగు వానిని గూర్చి దీనిని చదివి తెలిసికొనుడు. లక్షోపలక్షలు నోరులేనిరయితులయొక్క కష్టములను ప్రకటించు కంచు ఢక్కా. ప్రశస్తమగు వ్యాసములు, సంగ్రహవార్తలు, నిష్పక్షపాతముగు ప్రబలరాజకీయములు, ప్రజాసామాన్యమునకు తెలియుటకొరకయి మీరు దేనిని ప్రకటింప గోరినను యీపత్రిక సాయపడగలదు.

ప్రతినెల 1-వ తేదిని, 15-వ తేదిని ప్రకటింపబడును
సంవత్సరచందా రు 2—0—0 మాత్రమే.

ప్రకటనరేటుల నెరుగగోరువారు కృషీవలుడు ఆఫీసు మానేజరుకు వ్రాసి కనుక్కోవలెను.

నెం. 6, లాయరు చిన్నతంబి మొదలివీధి,
షాకారుపేట, మద్రాసు.



## జీవధనరక్షిణి.

పసువ్యాధులు, స్వదేశ దినుసులతో చికిత్సలు, సూత్రములు, క్రియావిశేషములు, మానవవ్యాధులకు సులభ చికిత్సలు యిందువ్రాయబడి యున్నవి.

గ్రంధకర్త, పసువుల డాక్టరుగాయుండి విశేషఅనుభవము సంపాదించిన జి. రంగయ్యనాయుడుగారు.

వెలయిదివరకు రు. 1-4-0లు (పోస్టేటిప్రత్యేకము) యిప్పటితగ్గింపువెల రు 0—12—0 మాత్రమే కొలది ప్రతులుమాత్రమేగలవు.

జీవధనరక్షిణి ఆఫీసు
నాయుడుపేట, నెల్లూరుజిల్లా